ప్రజాశక్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఇంద్రకీలాద్రికి పెరిగిన రద్దీ

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో నాల్గో రోజు గురువారం శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో కనకదుర్గమ్మ యాత్రికులకు దర్శనమిచ్చారు. పది సంవత్సరాలకు ఒకసారి ఈ అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వడంతో యాత్రికుల తాకిడి పెరిగింది. దుర్గమ్మకు శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఐదో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మిగా దర్శనమివ్వనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచే యాత్రికులను దర్శనానికి అనుమతించనున్నారు.

... వార్తలు 5వ పేజీలో

పెసలు కొనండి

- కంచికచర్లలో రైతుల ధర్నా

వార్త 6లో

వర్షాలకు పత్తి రైతు కుదేలు

- తెగుళ్లతో భారీగా నష్టం
- పెట్టుబడి ఖర్చులు కూడా రాని పరిస్థితి

ప్రజాశక్తి-వీరులపాడు: అధిక వర్షాలకు పత్తి రైతులు కుదేలయ్యారు. పంట ఎర్రబారి పూత, పిందె నేలపాలైందని రైతులు వాపోతున్నారు. మండలంలో నాలుగు వేల ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేశారు. చేతికొచ్చే పంట పూర్తిగా నష్టపోవడంతో అపార నష్టం వాటిలిందని వారు ఆవేదన చెందుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఎకరానికి రూ.20 వేలు చొప్పున కౌలుకు తీసుకొని వ్యవసాయం ప్రారంభించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో పాటు వ్యవసాయ ఖర్చులు కూడా భారీగా పెరిగాయి. ట్రాక్టరు వ్యవసాయానికి ఎకరానికి రూ.15 వేలు చొప్పున ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఎకరానికి రూ.50 వేల వరకు (మిగతా 2లో)

కళాక్షేత్రంలో సాంస్కృతిక వైభవం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ, అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ" ఆధ్వర్యంలో జరుగుతున్న వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ విజయవాడ ఉత్సవ్‌లో నాలుగో రోజు గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కూచిపూడి, భరతనాట్యం, జానపద నత్యాలు, వాయిద్య ప్రదర్శనలు ప్రేక్షకులను మైమరపించాయి. సంప్రదాయ నత్య కచేరీలతో పాటు ఆధునిక నత్యాల మేళవింపుతో వేదికపై కళల కాంతులు విరజిమ్మాయి. సాంస్కృతిక ప్రదర్శనలను సినీ నిర్మాత అనిల్ సుంకర తిలకించారు. ప్రతిభావంతులైన కళాకారులను తన తదుపరి చిత్రం బెజవాడ బ్యాచ్‌లో నటులుగా తీసుకుంటానని ప్రకటించారు.

సామ్‌సంగ్ ఎఐ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ 'ది బిగ్ బెస్పోక్ ఏఐ ఫెస్టివల్'ను ప్రారంభించినట్లు సంస్థ ఇంచార్జి కె.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. బెస్పోక్ ఏఐ డిజిటల్ ఉపకరణాలలో వినియోగదారులకు అద్భుతమైన డీల్‌లు, రివార్డులను అందిస్తుందన్నారు. అక్టోబర్ 26 వరకు చెల్లుబాటులో ఉన్న ఈ ఆఫర్లలో భాగంగా, వినియోగదారులు ప్రత్యేకమైన ఆఫర్‌లు, క్యాష్‌బ్యాక్, పండుగ రివార్డుల ద్వారా సామ్‌సంగ్ తాజా ఏఐ ఆధారిత ఆవిష్కరణలతో వారి ఇళ్లను అప్‌గ్రేడ్ చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

చిన్న స్వామి మృతి తీరని లోటు : వర్ల చైతన్య

ప్రజాశక్తి-పెదపారుపూడి (గుడివాడ) : మండలంలోని భూషణగూళ్ళ గ్రామ టిడిపి నాయకుడు కొండమీద చిన్న స్వామి మృతి పార్టీకి తీరని లోటని పామర్రు ఎమ్మెల్యే సోదరుడు వర్ల చైతన్య పేర్కొన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరితో కలిసి వర్ల చైతన్య గురువారం భూషణగూళ్ళ గ్రామంలో స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నాయకులు గోగం రామారావు, నాగనబోయిన గాంధీ, జుజ్జువరపు భానుప్రసాద్ (బాజీ), రాచూరి ప్రభుదాస్, తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మొదటిపేజీ తరువాయి

వర్షాలకు పత్తి రైతు కుదేలు

పెట్టుబడులు పెట్టామని రైతులు తెలుపుతున్నారు. ఇంత చేసినా అధిక వర్షంతో పత్తి పంటను కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. భూమిలో తేమ శాతాన్ని తగ్గించడం కోసం యూరియాని కొనుగోలు చేద్దామని చూస్తే 200 రూపాయలకు ఇవ్వాల్సిన యూరియా రూ.350 నుండి 400 చెల్లించి కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి అధిక వర్షాల కారణంగా కాయ తొలిచే పురుగు అధికంగా ఉండటం వల్ల కాయ రాలిపోవడం, కాపు వచ్చిన కాయలు నల్లబడిపోవడం, పత్తి కాయ నుండి బయటకు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి పత్తి పంటలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పూర్తిగా నష్టం జరిగింది : అచ్చారావు, జుజ్జూరు

ప్రతి సంవత్సరం ఐదు ఎకరాలు పత్తి, నాలుగు ఎకరాలు మొక్కజొన్న, రెండు ఎకరాలు మిర్చి సాగు చేస్తా. ఈ సంవత్సరం వర్షాల వల్ల పత్తి పూర్తిగా దెబ్బతింది. ఎకరానికి రూ.20 వేలు కౌలు చెల్లించా. వర్షాల వల్ల పూర్తిగా నష్టం వాటిలింది.

పెట్టుబడి ఖర్చులు కూడా రావు : జానీ, జుజ్జూరు

పది సంవత్సరాల నుండి పత్తి పంట సాగు చేస్తున్నా. ఈ సంవత్సరం కౌలుకు తీసుకొని ఐదు ఎకరాలు పత్తి సాగు చేశా. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా పడటంతో పంట నీట మునిగింది. పెట్టుబడి ఖర్చులు ఎకరానికి రూ.50 వేలు కూడా వచ్చే పరిస్థితి లేదు.

వికలాంగత్వానికి కారణాలపై అవగాహన

ప్రజాశకి-గన్నవరం: వికలాంగత్వానికి కారణాలు అనేకమని, ముఖ్యంగా మేనరికం, క్రోమో జోముల లోపం, బాల వివాహాలు వంటివి ఉన్నాయని పెద్ద ఆవుటపల్లి పీహెచ్ డాక్టర్ సుజిత అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం స్పందన మానసిక వికాస కేంద్రంలో వికలాంగత్వానికి కారణాలు నివారణోపాయాలు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజిత మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్లతో పుట్టే పిల్లలకు వైకల్యం రావడానికి వీలుందన్నారు. జన్యుపరమైన లోపాలు,గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల వికలత్వం సంభవిస్తుందని గర్భిణీలు మంచి ఆహారం తీసుకుంటే సమస్య ఉండదని ముఖ్యంగా మేనరికం పెళ్లిళ్లు మానుకోవాలన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత పల్స్‌పోలియో చుక్కలు వేయడం వల్ల వికలాంగత్వం రావడానికి వీలుండదని, ప్రజల్లో ఇంకా అవగాహన రావలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ వివరించారు. గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి దివ్యాంగులను చేరదీసి ఉచితంగా విద్య వైద్య రవాణా భోజన వంటి సౌకర్యాలను అందిస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను డాక్టర్ సుజిత అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎలీషా , సీనియర్ కోచ్ మధు మోహన్, తమన్న, రమేష్, మహేందర్, యెహెూవా పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పంచాయతీ కార్మికులకు గురువారం వారికి పరీక్షలు నిర్వహించారు. కార్మికులకు ఇన్సూరెన్స్ అమలుపరిచేందుకు వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు సానిటరీ ఇన్ స్పెక్టర్ సూర్యప్రసాద్ తెలిపారు. పంచాయతీ కార్మికుల ఆరోగ్య పరీక్షలపై సమాచారం అందుకున్న సిఐటియు నాయకులు అక్కడికి వెళ్లి విచారించారు. సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ గత సంవత్సరం పంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ లు పంచాయతీ నిధుల ద్వారానే చెల్లించారని వివరించారు. ఈ సంవత్సరం పంచాయతీ కార్మికుల ఇన్సూరెన్స్ రెన్యువల్ నిమిత్తం కార్మికులే వ్యక్తిగతంగా చెల్లించాలని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారన్నారు.. గత సంవత్సరం పంచాయతీ నిధుల ద్వారా ఇన్సూరెన్స్ లు చెల్లించారు కావున, ఇప్పుడు కూడా పంచాయతీ కార్మికుల ఇన్సూరెన్సులు రెన్యువల్ పంచాయతీ అధికారులు చేయాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: నగర పరిశుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. టిక్కిల్ రోడ్డు, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, ఎన్టీఆర్ కాలనీ, ఏలూరు రోడ్డు, గులాబీ తోట ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకలలో అధికారులు నిమగ్నమై విధుల సమర్పిస్తున్నప్పటికి నగర శుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రతిరోజు వ్యర్థాల సేకరణ ఖచ్చితంగా జరగాలని, వీధుల్లో చెత్తకుప్పలు ఉండరాదని, సైడ్ కాలువలు ప్రతిరోజు శుభ్రపరచాలని, రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, భవన నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసేయాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్ ప్లాంట్‌కు తరలించాలని, నగరాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాణిగారితోట వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

వీధి వ్యాపారుల సమగ్రాభివృద్ధికి లోక్ కళ్యాణ్ మేళా

ప్రజాశక్తి-విజయవాడ: అజిత్‌సింగ్‌నగర్‌లోని రాజకృష్ణాపురం గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాలులో గురువారం లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మైక్రో క్రెడిట్‌కు ప్రాధాన్యత, డిజిటల్ విద్య, ఆర్థిక చేర్పు, సామర్థ్య నిర్మాణం, సామాజిక సంక్షేమ పథకాలతో అనుసంధానం వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ దీని ద్వారా వీధి విక్రయదారుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా రుణ సదుపాయం కల్పించి, అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ప్రతినిధి శివాంగి శర్మ అహుజా, విఎంసి ప్రాజెక్టు ఆఫీసర్ (యుసిడి) వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను నారాయణస్వామి అప్సర W/o నారాయణస్వామి దేవసహాయం, నివాసం : డోర్ నెం. 18-7-19/41, ఖుద్దూస్‌నగర్, కేదారేశ్వరపేట, విజయవాడ. ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు **నారాయణ స్వామి అప్సర** W/o **నారాయణ స్వామి దేవసహాయం (NARAYANASWAMY APSARA W/O NARAYANASWAMY DEVA SAHAYAM)** అని వుంది. నా 10వ తరగతి మార్కుల జాబితాలో **నారాయణస్వామి అప్సర** అని మార్పు చేయుటకు. నేటి నుండి నా పేరు **నారాయణ స్వామి అప్సర** అని పిలువబడును.

IN THE HONOURABLE COURT OF THE M.A.C.T-CUM-IVth ADDL. DISTRICT JUDGE (SC&ST) COURT AT VIZIANAGARAM
M.O.P. NO: 214/2025

Between :-
Sri. P. (Abothula) Adilaxmi and another
......Petitioners
And:-
Sri. B. Hareesg Kumar and others
...Respondents

SUBSTITUDE NOTICE TO THE RESPONDENT NO: 2.

TO,
R-2). Sri. S. K. Saidulu, S/o Kasim Saheb, R/o Chandralapadu Village/ Mandal, KRISHNA District, A.P-Pin: 521 182.

Please take notice that the above numbered MOP. No: 339/ 2025 filed by the petitioners for compensation on account of the death of the 1st petitioner's husband and the said petition is stands posted to 08-10-2025 for your appearance and you are here by ordered to appear before the Court on **08-10-2025 at 10-30 AM** in person or through an advocate or else the matter will be decided in your absence by the Honourable Court.

(BY THE ORDER OF THE COURT)

VARRI DEMUDU BABU
Advocate for petitioner
VIZIANAGARAM
Cell No: 9440237075

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం

గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం.

కేసు నెం. ఓ.ఏ. 600/2025

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) నియమాలు, 1993లోని రూల్ 5, సబ్-రూల్ (2ఎ)తో కలిపి, చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు.

మధ్యన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, కృష్ణా జిల్లా-520002, చీఫ్ మేనేజర్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది ...అప్లికెంట్ బ్యాంక్

మరియు:

1. శ్రీమతి లోకన రాజ్య లక్ష్మి, భర్త: ఎల్. చంద్ర మోహన్, ఫ్లాట్ నెం: 4, మొదటి అంతస్తు, శ్రీ లలిత రెసిడెన్సీ, తోట వారి వీధి, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ ఎల్. చంద్ర మోహన్, తండ్రి: మధుసూదన రావు, ఫ్లాట్ నెం: 4, మొదటి అంతస్తు, శ్రీ లలిత రెసిడెన్సీ, తోట వారి వీధి, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
3. శ్రీ సుబ్బారావు వాడరేవు, తండ్రి: పుల్లం రాజు, ఫ్లాట్ నెం: 4, మొదటి అంతస్తు, శ్రీ లలిత రెసిడెన్సీ, తోట వారి వీధి, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
.................డిఫెండెంట్లు

వార్తాపత్రిక ప్రకటన
డి1, డి2 మరియు డి3లకు వార్తాపత్రిక ప్రకటన ద్వారా సమన్లు

1. శ్రీమతి లోకన రాజ్య లక్ష్మి, భర్త: ఎల్. చంద్ర మోహన్, ఫ్లాట్ నెం: 4, మొదటి అంతస్తు, శ్రీ లలిత రెసిడెన్సీ, తోట వారి వీధి, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ ఎల్. చంద్ర మోహన్, తండ్రి: మధుసూదన రావు, ఫ్లాట్ నెం: 4, మొదటి అంతస్తు, శ్రీ లలిత రెసిడెన్సీ, తోట వారి వీధి, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
3. శ్రీ సుబ్బారావు వడరేవు, తండ్రి: పుల్లం రాజు, ఫ్లాట్ నెం: 4, మొదటి అంతస్తు, శ్రీ లలిత రెసిడెన్సీ, తోట వారి వీధి, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

ది. 06.10.2025న ఓ.ఏ. 600 / 2025 ను గౌరవనీయులైన ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ ముందు విచారణకు జాబితా చేయబడింది.

అనగా, ఈ గౌరవనీయ ట్రిబ్యునల్ చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద, **రూ. 24,90,555/-** బకాయిల రికవరీ కోసం మీపై దాఖలు చేసిన దరఖాస్తు (దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్స్ కాపీలు మొదలైనవి జతచేయబడ్డాయి)పై సమన్లు/నోటీసు జారీ చేయడానికి సంతోషించింది. చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) ప్రకారం, మీకు, డిఫెండెంట్లకు ఈ క్రింది విధంగా ఆదేశాలు జారీ చేయబడ్డాయి:

(1) సమన్లు అందిన ముప్పై రోజులలోగా, కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపబడింది.
(2) అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద అప్లికెంట్ పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తి వివరాలు కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరాలను తెలియజేయబడింది.
(3) ఆస్తుల జప్తు కోసం దరఖాస్తు విచారణ మరియు పరిష్కారం పెండింగ్‌లో ఉన్నందున, మీరు సురక్షిత ఆస్తులు లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద వెల్లడించిన ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం లేదా బదిలీ చేయడం నిరోధించబడింది.
(4) మీరు ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, మీ సాధారణ వ్యాపార కార్యకలాపాల మినహా, భద్రతా వడ్డీ సృష్టించబడిన ఏదైనా ఆస్తులను మరియు/లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా వెల్లడించిన ఇతర ఆస్తులను మరియు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.
(5) మీరు సాధారణ వ్యాపార కార్యకలాపాల సమయంలో సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చిన అమ్మకం ఆదాయాలను లెక్క చూపడానికి మరియు అటువంటి ఆస్తులపై భద్రతా వడ్డీని కలిగి ఉన్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలలో నిర్వహించబడే ఖాతాలో అటువంటి అమ్మకం ఆదాయాలను జమ చేయడానికి బాధ్యులు అవుతారు.

మీరు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాని కాపీలను అప్లికెంట్‌కు అందజేయాలని మరియు **ది. 06.10.2025న ఉదయం 10:30** గంటలకు రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా ఆదేశించబడింది. అలా చేయడంలో విఫలమైతే, మీ గైర్హాజరులో దరఖాస్తు విచారించబడి మరియు నిర్ణయించబడుతుంది.
నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో ది.15.09.2025 తేదీన ఇవ్వబడింది.

అధీకృత అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

నోటీసు
మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.151/2025 in O.S.No. 41/2017

Between:-
చిట్టిప్రోలు ఉష ... పిటిషనర్/వాది
మరియు
కర్నాటి పూర్ణమ్మ (లేటు) మరియు 13 మంది
... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To,
11వ రెస్పాండెంటు : శ్రీమతి పంచుమర్తి నిహారిక, భర్త నాగరాజు, డెన్సో ఇండియా ప్రైవేటు లిమిటెడ్,ప్లాట్ నెం. 16, ఇండిస్ట్రియల్ పార్కు-II, సలేంపూర్ మెండూడ్, హరిద్వార్ జిల్లా, ఉత్తరాఖండ్ రాష్ట్రము.

పై నెంబర్ పిటిషన్ లో 11వ రెస్పాండెంట్ అయిన మీ య్యొక్క హాజరు నిమిత్తం ది. 6-10- 2025వ తేదీకి వాయిదా కలదు. కనుక మీకు ఏమయినా ఆక్షేపణలు వున్న యెడల పై తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10:30ని. లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరై తెలుపు కొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.

//శ్రీ కోర్టు వారి అనుమతితో//
వాయిదా తేదీ: 6-10- 2025

కె.వి. సుబ్బారావు, ఎ.వి.రమణమూర్తి,
అడ్వకేట్స్, నందిగామ,
ఎన్టీఆర్ జిల్లా. సెల్:9440014934

వేలం ప్రకటన
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 24/2017 ఇన్ ఓ. యస్ నెం. 255/2015

అయిలూరి రామసీత .... డిహెచ్‌ఆర్/వాది
మరియు
శీలం పుల్లారెడ్డి (డైడ్) మరియు ఇతరులు
...జెడిఆర్స్/ప్రతివాదులు

పై నెంబర్ ఇ.పి. షెడ్యూలు దాఖలా జెడిఆర్స్ తాలూకు స్థిరాస్థిని పై నెంబరు గల దావాలో డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం కావలసిన స్థిరాస్థిని ది.15-10-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట వేలము జరిపించుటకు వాయిదా వేసియున్నారు. కావలసిన వారు వేలం పాటలో పాల్గొని వేలం పాడుకొనవచ్చును.

వేలం కావలసిన స్థిరాస్థి వివరము

యన్ టి ఆర్ జిల్లా, తిరువూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తిరువూరు మండలం, గానుగపాడు రెవిన్యూ జి-కొత్తూరు గ్రామంలోని ఆర్ యస్ నెం. 537/2 దాఖలా య. 0-10 సెంట్ల ఇండ్ల స్థలము, అందుగల డోర్ నెం.5-54, అసెస్మెంట్ నెం. 180 దాఖలా రేకుల ఇంటికి హద్దులు.
తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు దక్షిణం : రోడ్డు
పడమర : శీలం సూర్యనారాయణరెడ్డి గారి ఇల్లు
ఉత్తరం : యరమల బూసిరెడ్డి

// కోర్టు ఉత్తర్వుల ప్రకారం//
డిహెచ్‌ఆర్ విలువ రూ. 3,00,000/-లు
అమీనా విలువ రూ.4,00,000/-లు
వేలం తేది. 15-10-2025 **ఇట్లు**

చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్
తిరువూరు, యన్‌టిఆర్ జిల్లా
సెల్ నెం. 9440764148

తిరువూరు నగర పంచాయతీ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఓ.సి నెం. 679/2016/ఇ1, **తేది 25-09-2025.**

తిరువూరు నగర పంచాయతీ (బి.పి.యస్-2019 & ఎల్.ఆర్. యస్-2020) బి.పి.యస్ నిధుల నుండి సి.సి రోడ్డు, సి.సి డ్రెయిన్లు, కల్వర్టు మరియు వాటర్ సప్లయి పైపులైను నిర్మాణము పనులు చేయుటకు టెండర్లు పిలువడమైనది.
1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 26-09-2025, సాయంత్రం గం 4:00
2) బిడ్ స్వీకరణకు అఖరి తేది : 03-10-2025, సాయంత్రం గం 4:00
కావున పై పనుల పూర్తి వివరములకు మరియు డౌన్లోడుకు www.tender.apeprocurement.gov.in చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

సం/- కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : యానాదులకు శ్మశాన వాటికకు భూమి కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యానాదుల ఎడ్యుకేషన్, పారిశుధ్య కార్మికుల డెవలప్మెంట్ సొసైటీ అధ్యకుడు యాకసిర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరావుకి వినతిపత్రం అందజేశారు. అనంతరం యాకసిర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెడన మండలం, నందిగామ గ్రామంలో 20 యానాది కుటుంబాల వారు ఇరవై సంవత్సరాలుగా ఉంటున్నా వారికి శ్మశానవాటిక స్థలం లేదన్నారు. గ్రామానికి చెందిన ఈగ తులసయ్య ఈ నెల 21 న మృతిచెందగా అతని దహన సంస్కారాలు చేయడానికి గ్రామస్తులు ఒప్పుకాలేదన్నారు. దీంతో విషయాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి దష్టికి తీసుకెళ్లి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం వచ్చి గ్రామస్తులకు చెప్పినప్పటికీ ఎవరు ఒప్పుకోలేదన్నారు. కాబట్టి ఇప్పటి కైన జిల్లా కలక్టర్ స్పందించి యానాదులు దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి పది సెంట్లు భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, ఎస్టి సంగం నాయకుడు మౌలాలి తదితరులు ఉన్నారు.

పనిగంటల పెంపుపై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : 13గంటల పని పై అసెంబ్లీలో చేసిన తీర్మానికి వ్యతిరేకంగా గన్నవరంలో గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. దీనిలో సిపిఎం నాయకులు కళ్ళ వెంకటేశ్వరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, కైలే ఏసుదాసు, మిరప నాగేశ్వరరావు, గుండిమెడ ఉదయ భాస్కర్, కళ్ళం రాంబాబు, సిపిఐ నాయకులు నూతక్కి రామ్మోహనం, సిహెచ్ వెంకటేశ్వరరావు, సిహెచ్ భవాని ప్రసాద్, ఎం విజయరావు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం తప్పదని నాయకులు పేర్కొన్నారు. రాత్రి వేళలో మహిళలు పని చేయడం వల్ల వారికి రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు.

కోర్టులో ఉద్యోగాలకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా కోర్టు లో కాంట్రాక్టు విధానంలో పలు ఉద్యోగాలకు నోటిఫికేషన్ అంటూ ఈ నెల అనగా సెప్టెంబర్ 22వ తేది, సోమవారం సాయంత్రం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారిచే పొరపాటుగా సమాచారం జారీ అయినట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా కోర్టు కార్యాలయం నుండి ఎటువంటి ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వలేదని, సంబంధిత సమాచారం పొరపాటుగా జారీ అయినట్లు ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

కెసిపి చెరకు ధర టన్నుకు రూ.3690.50

చెరకు రైతు సంఘం సభ్యులతో మాట్లాడుతున్న సీతారామదాస్

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేసీపీ చక్కెర కర్మాగారం ప్రస్తుత సీజన్ కు చెరకు సరఫరాచేసిన రైతులకు రూ.400 సబ్సిడీతో కలిపి టన్నుకు రూ.3,690.50 లుగా ప్రకటిం చింది. కర్మాగార ఆవరణలో గురువారం చెరకు రైతుల సంఘం సభ్యులతో యూనిట్ హెడ్ యలమంచిలి సీతారామదాస్ నిర్వహించిన సమావేశంలో చెరకు టన్ను ధర ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ యాంత్రీకరణకు అనువుగా చెరకు సాగుచేసిన రైతులకు టన్నుకు రూ. 400 సబ్సిడీతో కలిపి రూ.3,790.50 చెల్లించను న్నామని ఈఅవకాశం సద్వినియోగం చేసుకుని ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసి రైతులతో పాటు కర్మాగార అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 2026-2027 సీజన్‌కు సంబంధించి 2025 నవంబరు నుండి 2026 ఫిబ్రవరి వరకు నాటే చెరకు మొక్క తోటలకు ఎకరానికి రూ.10వేలు సబ్సిడీగా ప్రకటించారు. సాంప్రదాయ పద్ధతుల్లో నాటిన చెరకు తోటలకు టన్నుకు రూ.400 లేదా యాంత్రీకరణ అణువుగా వేసిన తోటలకు టన్నుకు రూ.500 సబ్సిడీ ఇస్తామని పేర్కొ న్నారు. మొక్కతోటలకు ఎకరాకు రూ.20వేలు, పిలక తోటలకు రూ.8వేలు వడ్డీలేని రుణం ఇవ్వనున్నామని, ఎకరానికి పదివేల చెరకు మొక్కలు లేదా విత్తనము వడ్డీలేని రుణంగా ఇస్తామన్నారు. రైతు సంఘం అధ్యక్షుడు ఎస్వి కష్ణారావు, జొన్నలగడ్డ మోహన్ రెడ్డి, వి.రత్నగిరిరావు, సిహెచ్ పూర్ణచంద్రరావు, తిమ్మారెడ్డి, పులి శ్రీనివాసరావు కేన్ జీఎం పున్నారావు, డీజీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతి ఉద్యోగుల ఉద్యమానికి తీరని లోటు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏపీ ఎన్జీవోస్ తూర్పు కృష్ణ జిల్లా కార్యదర్శిగా ఎనలేని సేవలు అందించిన దారపు శ్రీనివాస్ మరణం ఉద్యోగులందరికీ తీరని లోటని ఏపీ ఎన్ జీ ఓ స్ , రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వం ప్రకటనలో తెలిపారు.దారపు శ్రీనివాస్ ఏపీ ఎన్ జీ ఓ స్ తూర్పు కష్ణా మాజీ కార్యదర్శి, కృష్ణా జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, జిల్లా పరిషత్ యూనిట్ పూర్వపు అధ్యక్షులు మరియు గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారిగా పనిచేసి పదవి విరమణ చేసిన శ్రీనివాస్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతి ఉద్యమానికి,ఉద్యోగులకు తీరని లోటని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు .సంతాపం తెలిపిన వారిలో ఎన్ జీ వోస్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డివి రమణ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లి కష్ణ,తూర్పు కష్ణా అధ్యక్షులు ఆకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆత్మూరి వెంకటేశ్వరరావు , సంఘ నాయకులు ఆర్ హేమ ప్రకాష్ అమర్లపూడి జాషువా, జయకర్. మచిలీపట్నం యూనియన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్ రావు, కార్యదర్శి చలమల శెట్టి లక్ష్మీ శ్రీనివాస్ ఉన్నారు.

వరి పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం చిరు సంచుల దశలో ఉన్న వరి వంగడాలు(బిపిటి 32 84 ,7034) రకాల వరి వంగడాలు పరిశీలించారు. గురువారం అవనిగడ్డ గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. నూతన వంగడాలు రైతు స్థాయిలో పరిశీలించిన తర్వాత విడుదలకు సిద్ధమవుతాయని, అభ్యుదయ రైతుల పొలాలలో చిరుసంచుల రకాలను పరిశీలించి రైతుల అనుభవాలను కూడా నమోదు చేస్తామని కషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఏ జ్యోతి రమణి, అవనిగడ్డ ఏడిఏ జయప్రద, ఏడిఏ శ్రీనివాస్, కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రేవతి, వెంకటలక్ష్మి, ఏవోలు పద్మజ, హారిక పాల్గొన్నారు

గ్రంథాలయ అభివృద్ధికి సాయం

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : గ్రంథాలయం అభివద్ధి కోసం రూ.15వేలు ఆర్థిక సాయం అందించినట్లు పెదపారుపూడి గ్రంథాలయ శాఖ అధికారిణి ఎం వివిఎస్ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసి ల్దార్‌గా పనిచేస్తున్న వనజాక్షి తమ సొంత నిధులు వెచ్చించి రూ.10,000లు ఆర్థిక సహాయంతో ప్రహరీ గేటు వద్ద నుండి వరండా వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారని, అలాగే అదే గ్రామానికి చెందిన పునుకొల్లు మురళీకష్ణ రూ.5,000లు వెచ్చించి కంప్యూటర్ సిస్టం కొరకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించారని తన ప్రకటనలో తెలిపారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి పాల కేంద్రంలో గురువారం పాలకేంద్ర అధ్యక్షురాలు బెల్లంకొండ లక్ష్మి ఆధ్వర్యంలో పాడి రైతులకు బోనస్ పంపిణీ చేశారు. 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 2025 మార్చి 31 వరకు వచ్చిన సంఘాల్లో 70 శాతం సభ్యుల 1,54933 210 మందికి పంపిణీ చేశారు. పాల కేంద్రానికి అత్యధికంగా పాలు పోసిన మొదటి ముగ్గురు రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బియంసి ఏఎంపిఓ తమన్న, సురేష్ కుమార్, కార్యదర్శి గొరిపర్తి మురళీకష్ణ, పాలక సభ్యులు,పాడి రైతులు పాల్గొన్నారు.

మహిళలపై అఘాయిత్యాలకు ప్రభుత్వ విధానాలే కారణం

మాట్లాడుతున్న స్వరూపరాణి

ప్రజాశక్తి-కంకిపాడు : రోజురోజుకు మహిళలపై వేధింపులు, భారాలు, అగాయిత్యాలు పెరిగిపోతు న్నాయని, దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఐద్వా) పూర్వపు రాష్ట్ర కార్యదర్శి కె స్వరూపరాణి అన్నారు. ఐద్వా పెనమలూరు మండలం 6వ మహాసభలు యనమలకుదురులోని వివిఎల్ విజ్ఞాన కేంద్రంలో మండల అధ్యక్షురాలు వలీమ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ సందర్భంగా ఐద్వా సీనియర్ నాయకులు వి రమణ జండా ఆవిష్కరణ చేశారు. జయలక్ష్మి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన స్వరూపరాణి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసి, మహిళలకు చదువు, ఉద్యోగాలలో ఎలాంటి హక్కులు లేకుండా చేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన మహిళల సమానత్వానికి చరమగీతం పాడాలని చూస్తుందని, దానికి మన రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వంత పాడుతూ, మహిళలు రాత్రి షిఫ్టులలో పనిచేసి, 10 నుంచి 13 గంటల వరకు పనిచేయాలని, మహిళల భద్రత ఆయా కంపెనీల యాజమాన్యాలకే వదిలివేస్తూ చట్టం చేయడం చాలా దూర్మార్గం అని మండిపడ్డారు. మహిళలందరూ ఐక్యమై సంఘాలుగా ఏర్పాటు చేసుకొని, చైతన్యంతో ఈ విధానాలను తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం మూడు సంవత్సరాల కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి పాతాళ లక్ష్మి ప్రవేశ పెట్టారు. సభ్యులందరూ నివేదికపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం షేక్ వలీమా అధ్యక్షురాలుగా,పి పాతాళ లక్ష్మి కార్యదర్శిగా జి జయలక్ష్మి, శ్రీదేవి, ఎస్.కె మీరాబి, సిహెచ్ భవాని, లక్ష్మీ ప్రసన్న, జోజిమేరి, కే నాగమణి 9 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మరో ముగ్గురిని కో ఆప్షన్ చేసుకోవాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

రోడ్డుపై కొండరాళ్ల లారీ బోల్తా

- తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి-పామర్రు : విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై పామర్రు జాలయ్య మిల్లు వద్ద బుధవారం రాత్రి కొండ రాళ్లతో వెళుతున్న లారీ బోల్తా పడింది.విజయవాడ వైపు నుంచి మచిలీపట్నం పోర్టుకు లారీ కొండ రాళ్ల లోడుతో వెళుతుంది.ఫ్లై ఓవర్ దిగువున నీళ్లు ఉండటంతో రోడ్డు మీదకు వచ్చిన కారును తప్పించే క్రమంలో లారీని ఎడమవైపుకు తిప్పడంతో రోడ్డుపై లారీ బోల్తా పడింది. ఈ ఘటనతో లారీలోని పెద్దపెద్ద కొండ రాళ్లు చెల్లాచెదురుగా రహదారిపై పడ్డాయి. కొండ రాళ్లు తగిలి కారు స్వల్పంగా ధ్వంసమైంది. కారులో ఉన్న వారు సురక్షితంగా ఉండగా ఆ సమయంలో ఎక్కువ వాహనాలు రాకపోవడంతో ఘోర ప్రమాదం తప్పింది.ఎస్సై రాజేంద్రప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని కొండ రాళ్ళను డోజర్ తో పక్కకు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేసిబోల్తా పడిన లారీని క్రేన్ సాయంతో రోడ్డుపై నుంచి తొలగించారు.

మృతదేహం అప్పగింత

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం చల్లపల్లి జాతీయ రహదారి 216రోడ్డు మార్జిన్లో మాజేరు గ్రామం వద్ద రెండు రోజుల కిందట అనుమానాస్పద స్థితిలో పురుషుడి మృతదేహం స్థానికులు గుర్తించారు.గ్రామస్తులు రెవెన్యూ వర్గాల సమాచారంతో 45 సంవత్సరాల వయసు కలిగి, చొక్కా లుంగీ ధరించి చనిపోయి ఉండడాన్ని గుర్తించిన పోలీసులు సోషల్ మీడియా ద్వారా మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నించారు. ముది నేపల్లి మండలానికి చెందిన బొగిలి సుబ్రమణ్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు, భార్య, కుమారుడు గురువారం వచ్చి స్థానిక పోలీసులను సంప్రదించగా స్టేట్మెంట్ రికార్డ్ చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం వారికి అప్పగించినట్లు అవనిగడ్డ సీఐ యువకుమార్ తెలిపారు. మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల బ్రెయి న్ స్ట్రోక్ వచ్చి చనిపోయి ఉంటాడని పోస్టుమార్టం రిపోర్ట్‌లో వచ్చిందన్నారు.

అక్రమంగా పెట్టిన షాపు తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం గోడ పక్కనే రోడ్డుకి ఆనుకొని అక్రమంగా పెట్టిన భారీ బడ్డీ కొట్టును పంచాయతీ అధికారులు గురువారం తొలగిం చారు. 'అక్రమంగా బడ్డీ కోట్లు' అనే శీర్షికతో ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు స్పందించారు. పోలీసుల బందోబస్తు మధ్య క్రేన్ సహాయంతో భారీ ఐరన్ బట్టి కొట్టును తొలగించారు. రోడ్లను ఆక్రమించి షాపులు పెడితే ఊరుకునేది లేదని పంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు. ఈ సంఘటన గన్నవరం పట్టణంలో చర్చినియాంసమైంది. దావాజీగూడెం రోడ్డు, బుద్ధవరం రోడ్డు, సెయింట్ జోన్స్ రోడ్డు లో డ్రైనేజీలను, పంచాయతీ స్థలాలను ఆక్రమించి షాపులు కట్టేశారు కొంతమంది ప్రబుద్ధులు. తమ వ్యాపారాలు చేసుకుంటూ కొందరు, అద్దెలకు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తూ మరికొందరు సంపాదించుకుంటున్నారు. పంచాయతీకి ఒక్క రూపాయి ఆదాయం కూడా రావడం లేదు. దీనికి తోడు ప్రజల నుంచి ఆక్రమణలపై తీవ్రమైన ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో అధికారులు ఆక్రమణలపై దష్టి పెట్టారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అభినందించారు. గురువారం అమరావతిలో జరిగిన అపాయింట్మెంట్ లెటర్ల జారీ కార్యక్రమంలో ఆయన పాల్గొని తమ నియోజకవర్గ డీఎస్సీ 2025 విజేతలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మీద విశ్వాసంతో డీఎస్సీ అభ్యర్థులు కష్టపడి ఉద్యోగాలు సాధించారన్నారు. డీఎస్సీ అమలు చేసి 16 వేల కుటుంబాల్లో ప్రభుత్వం వెలుగులు నింపిందని హర్షం వ్యక్తం చేశారు.

5న కేంద్ర మంత్రి అథవాలే పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కేంద్ర మంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధినేత రామదాస్ అథవాలే అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో రాష్ట్రంలో పర్యటిస్తారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. అక్టోబర్ 7న మంగళగిరిలో కేంద్ర మంత్రి శ్రీరామదాసు అథవాలే, మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా దిన్ దయాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. నగరంలోని పటమట గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమం రోడ్డులోని ఎపి రిపబ్లికన్ పార్టీ ఇండియా కార్యాలయంలో కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామదాస్ అథవాలే 5వ తేదీ సాయంత్రం విజయవాడ చేరుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యి పలు అభివృద్ధి పనులు, పార్టీ కార్యక్రమాల గురించి వివరిస్తారన్నారు. అక్టోబర్ 7న మంగళగిరిలోని నన్నపనేని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో విద్య శాఖ మంత్రి లోకేశ్ చేతుల మీదుగా 15 వేల మంది అంధ వికలాంగులకు చెవిటి మిషన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. వినికిడి సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బిఎస్‌సి కమ్యూనిటీ సైన్స్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని "కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్" లో గల బిఎస్‌సి (హానర్స్) కమ్యూనిటీ సైన్స్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకోవడానికి అక్టోబర్ 30 వరకు తేది పొడిగించబడిందని తెలిపారు. దరఖాస్తును వర్సిటీ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌జిఆర్ఎయు.ఎయు.ఎసి.ఇన్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ (బైపిసి, ఎంపీసీ) 2 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా - హోమ్ సైన్స్/ సీడ్ టెక్నాలజీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్/ వెటర్నరీ/ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఇంటర్ లేదా పాలిటెక్నిక్‌లో వచ్చిన మార్కుల శాతం ఆధారంగా మాత్రమే సీటు లభిస్తుందని వెల్లడించారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేహా ఫ్యాషన్స్ బోటిక్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన నేహా ఫ్యాషన్స్ అండ్ బోటిక్ షోరూమ్‌ను గురువారం మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, కొండపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ మోస్మి గనియ ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మెప్మా చేయూత ఇస్తుందని తెలిపారు. షోరూమ్ నిర్వాహకురాలు నేహా మాట్లాడుతూ తమ వద్ద మహిళలకు కావలసిన డ్రెస్సులు డిజైన్ చేయబడునని తెలిపారు. శుభకార్యాలకు కావలసిన డ్రెస్సులు, డ్రెస్ మెటీరియల్స్, అన్ని రకాల మోడళ్ళ తమ వద్ద సరసమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ, కౌన్సిలర్ వాసు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి అప్సర్, చెరుకుమల్లి సురేష్, సిటీ మిషన్ మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు రూ.25 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-విజయవాడ

మహిళలకు ఉచిత బస్సు, ఓలా, ఊబర్, ర్యాపిడో కారణంగా కిరాయిలు లేక ఆటో కార్మికులు ఆత్మహత్యలు పెరిగాయని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రైల్వే స్టేషన్ మెయిన్ గేట్ వద్ద ఆటో కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ఆటో యజమానులతో పాటు ప్రతి ఒక్క డ్రైవర్‌కు ఏడాదికి రూ.25,000 ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు వేలాది రూపాయల జరిమానాలు పడే జివో 21ను రద్దు చేయాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో ఆటో కొనుగోలుకు రుణాలు ఇవ్వాలని కోరారు. ఆటో ఫైనాన్స్ వేధింపులకు తాళలేక దిక్కులేని పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ పసుపులేటి సుబ్బారావు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సుబ్బారావు కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.10 లక్షలు ఆర్థిక సహాయంతోపాటు జి ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్‌లో ఇల్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, ఆర్.సుబ్బరాజు, ఎస్.కె నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యంకు నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలో గురువారం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఐదో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం ఆరాధన కమిటీ సెక్రటరీ వైశ్యరత్న చారుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళ అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర ప్రదేశ్ వర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం, ఎస్పీ బాలసుబ్రమణ్యం, ఘంటసాల ఆరాధన కమిటీ డైరెక్టర్లు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరో గ్యంగా జీవించాలని తిరువూరు నగర పంచా యతీ పరిధిలోని ప్రజలకు పారిశుధ్య కార్మికులతో కలిసి చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల, కమిష నర్ మనోజలు పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన కూడలిలో ర్యాలీగా వెళ్లి రోజుకు ఒక గంట పరిసరాల పరిశుభ్రతకు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా పారి శుధ్య సిబ్బందితో కలిసిచైర్ పర్సన్, కమిషనర్ రోడ్ల మీద ఉన్న చెత్తను ఊడుస్తూ రోడ్లకు ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను పీకారు. ఈకా ర్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

వాడీవేడిగా వీరులపాడు మండల సమావేశం

ప్రజాశక్తి-వీరులపాడు : భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న, పెసర, మినుము, వరి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం, అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఎంపిపి కోటేరు లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో గురువారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి జోగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలో యూరియా కొరత లేదని, కొంతమంది రైతులు కావాలనే యూరియా కొరత ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. దీంతో సమావేశంలో పాల్గొన్న ఎంపిపి కోటేరు లక్ష్మి, జయంతి ఎంపిటిసి సత్యనారాయణ రెడ్డి, ఎంపిటిసి రమణారెడ్డి వ్యవసాయ శాఖ అధికారి మాటలను తీవ్రంగా ఖండించారు. రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతుంటే వారిని అపహాస్యం చేసే విధంగా అధికారులు మాట్లాడటం సరికాదన్నారు. భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినప్పటికీ నష్టపరిహారం చెల్లించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. మండలంలో మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తామని మహిళల దగ్గర పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని, ఆ డబ్బులు ఎక్కడున్నాయో చెప్పాలని అధికారులను నిలదీశారు. మండల అభివృద్ధి అధికారి రూపవతి మాట్లాడుతూ మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తే మహిళలకు వివిధ గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందని, అలా ఏర్పాటు చేయని పక్షంలో వసూలున చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తాశీల్దార్ నాగరాజు, వైస్ ఎంపిపి వేమూరి ఆదాం, సర్పంచ్ బందెల రాణి, ఎంపిటిసి సభ్యులు తోట నారాయణరావు, పల్లె పోగు మార్తమ్మ, మొండ్రుబాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తున్న ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు

నందిగామలో స్వచ్ఛ ఉత్సవ్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొక్క నాటి పరిశుభ్రతా సందేశం ఇచ్చారు. 'స్వచ్ఛ ఉత్సవ్' కార్యక్రమాన్ని గురువారం నందిగామ పట్టణంలోని మధిర ఆర్చి రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ స్వచ్ఛత మన జీవితంలో అంతర్భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలులోని ఆర్‌కె. ఫంక్షన్ హాల్‌లో గురువారం జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్లను టిడిపి మండల అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షత పంపిణీ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్, సిఐ చెరుకూరి చాముండేశ్వరి, డాక్టర్ జానీ బాషా, డాక్టర్ హరి ప్రసాద్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ.. జయప్రద ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవలందిస్తున్నామని తెలిపారు.

పి4పై సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమం అమలులో సచివాయల ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి. నితిన్ తెలిపారు. పి4 అమలుపై సచివాలయ ఉద్యోగులకు మండల పరిషత్ కార్యాలయం, వత్సవాయిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణకు జగ్గయ్యపేట నియోజకవర్గ యంగ్ ప్రొఫెషినల్ నరేష్, పిఎస్ సత్యనారాయణ, వ్యవహరించారు.

పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వత్సవాయి

స్థానిక గ్రామపంచాయతీ కార్మికుడు వండ్రకొల కొండలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సంతాప సభలో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ దంపతులు కొండలు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గజ్జెల్లపూడి రాంబాయి, స్థానిక నాయకులు ఉదయభాను, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌పూల్ పునఃప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న మున్సిపల్ స్విమ్మింగ్ పూల్ పునఃప్రారంభమైంది. స్విమ్మింగ్‌పూల్‌ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్విమ్మింగ్ చేయడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ పాండురంగారావు, సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, మైనేని రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, కౌన్సిలర్ సామినేని మనోహర్, పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ సి, ఎ, బి కాలనీ, లింక్ కెనాల్‌లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చీఫ్ ఇంజనీర్ శివ రామాంజనేయులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్స్ కె.వి. నాగేశ్వరరావు, రమణయ్య, వెంకటరావు, ఫ్యాక్టరీ మేనేజర్ శేషాద్రి శేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ, అర్బన్ : నవరాత్రులలో నాలుగవ రోజు గురువారం కాత్యాయనీ దేవిగా అలంకరించిన దుర్గమ్మను దర్శించుకునేందుకు సందర్శకులు పోటెత్తారు. క్యూలైన్లు రద్దీగా కనిపించాయి. ఉత్సవాల్లో భాగంగా ఆది దంపతుల ఉత్సవ మూర్తులతో నగరోత్సవం జరిగింది. కనకదుర్గ నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శీనా నాయక్, స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముద్దాడ రవిచంద్ర దంపతులు కాత్యాయిని దేవి అలంకారంలోని దుర్గమ్మను దర్శించుకున్నారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ స్వాగతం పలికారు. గత పదేళ్లలో కాత్యాయని దేవిగా దుర్గమ్మ దర్శనం ఇవ్వడం ఇదే మొదటిసారని వేద పండితులు తెలిపినట్లు కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం దుర్గగుడి ఈవో శీనా నాయక్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్యూఆర్ కోడ్ల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకుని తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేశామని, క్యూలైన్లలో మ్యాట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. అన్న ప్రసాదం కోసం నూతన భవనం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. విఐపి దర్శన వేళల్లో మార్పు చేశామని చెప్పారు. కలెక్టర్ జి.లక్ష్మీశతోపాటు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, దుర్గుగుడి ఇఒ శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, ఆర్‌డిఒ చైతన్య ఉత్సవాలను పర్యవేక్షిస్తు న్నారు. క్యూలైన్లలో సందర్శకుల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.

క్యూలైన్లు కిటకిట

దుర్గమ్మకు శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల తరపున పట్టు వస్త్రాల సమర్పణ

కాత్యాయనీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మకు శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ వేదపండితులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం తరపున ఆలయ ఈవో వి. సుబ్బారావు, ఏఈవో భాస్కర్, అర్చక స్వాములతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారికి దుర్గగుడి ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

రూ.29 లక్షల ఆదాయం

గురువారం సాయంత్రం 5 గంటలకు 66,313 మంది దుర్గమ్మను దర్శించున్నారు. రాత్రి 12 గంటల వరకు దర్శించుకునే అవకాశం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. చిన్నారులు తప్పిపోకుండా 6,483 ట్యాగ్‌లు చిన్నపిల్లలకు వేశారు. 18,028 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. పలు రకాల సేవలు, దర్శన టికెట్ల విక్రయాల రూపంలో సాయంత్రానికి రూ.29 లక్షల 63 వేల 455 ఆదాయం వచ్చింది. మూడు వందల రూపాయల టికెట్లు 2,351 విక్రయించగా రూ.7,05,300, వంద రూపాయల టికెట్లు 2,626 విక్రయించగా రూ.2,62,600, 15 రూపాయల లడ్డులు 14,866 విక్రయించగా రూ.2 లక్షల 22వేల 990, వంద రూపాయల లడ్డు బాక్స్‌లు 15,899 విక్రయించగా రూ.15,89,900 ఆదాయం వచ్చింది. పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా రూ.56 వేలు, ప్రత్యేక పరోక్ష చండిహోమం ద్వారా రూ.12 వేలు, ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా రూ.25,580 ఫోటో, క్యాలెండర్ల విక్రయం ద్వారా రూ.5,500, కేశఖండన ద్వారా రూ.79,400, ఇతరత్రా రూ.4,185 ఆదాయం వచ్చింది.

డిజిపి పర్యవేక్షణ

దసరా ఉత్సవాలకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు పోలీస్ కమిషనర్ ఎస్వి రాజశేఖర్ వివరించారు. మోడల్ గెస్ట్‌హౌస్ లో ఆధునికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ ను గురువారం రాత్రి డిజిపి పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లపై డిజిపి సంతృప్తి వ్యక్తం చేశారు.

నేడు మూడు గంటల నుంచే దర్శనం శ్రీ మహాలక్ష్మి గా దర్శనం

శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి గా దర్శనమిస్తారని దుర్గగుడి ఈవో శీనా నాయక్ తెలిపారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచే దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. సామాన్యులకు ఇబ్బంది కలగకుండా కొందరు వీఐపీలు బంగారు వాకిలి నుంచే అమ్మవారిని దర్శించుకున్నారని, మిగిలిన వారు కూడా అలానే చేయాలని సూచించారు.

ఉత్సవ్‌లో

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో చేపట్టిన విజయవాడ ఉత్సవ్‌లో గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్, కమిటీ సభ్యులను అభినందించారు. మైసూరు తరహాలో విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపి శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్టమనేని ఆదిశేషు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, తంగిరాల సౌమ్య, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, కేడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ కమిషనర్ వేదవాణి, టూరిజం శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీ సజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్మన్ పి.తేజస్విని, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, కమిటీ సభ్యుడు ముత్తువరపు మురళి, ఏకే కిషోర్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని సంగీత కళాశాలలో గురువులు డాక్టర్ చింతా రవి బాలకష్ణ శిష్య బందం వారు మోహిని భస్మాసుర కూచిపూడి యక్ష గానం ప్రదర్శించారు. భస్మాసుర కూచిపూడి యక్ష గానం పాత్రలు బస్మాసురుడిగా జల్లూరి శరణ్య, మోహినిగా ముళ్ళపూడి ఈశ్వరి, శివుడుగా దాట్ల శ్రీ సాయి వర్షిత వర్మ, పార్వతిగా మొతుకురి భువన, విష్ణువుగా లింగమనేని తేజశ్రీ, లక్ష్మీదేవిగా దాసరి దాక్షాయణి, నారదగా యశశ్రీ పాలించుకోగా ప్రమదగణాలు జాహ్నవి, గొల్ల భువన శ్రీ స్నేహిత, దత్తులు అద్భుత ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనకు ప్రేక్షకులు చపట్లతో హోరెత్తించారు.

27న గొల్లపూడి ఎగ్జిబిషన్ ప్రారంభం

ఉత్సవ్‌లో భాగంగా ఈనెల 27న గొల్లపూడిలో ఎగ్జిబిషన్ ప్రారంభంకానుంది. శనివారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం నిర్వహిసుత్న్న శ్రేయస్ మీడియా అధినేత శ్రీనివాస్‌తో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో టిడిపి గొల్లపూడి అధ్యక్షుడు నూతలపాటి నారద, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు పాల్గొన్నారు.

రఘురామకృష్ణంరాజుకు బహుమతి అందిస్తున్న ఎంపి

గాత్రం చేస్తున్న దృశ్యం

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపి

పెసరకు మద్దతు ధర కరువు

ప్రజాశక్తి -కంచికచర్ల : ఆరుగాలం కష్టపడి పండించిన అపరాల పంటకు గిట్టుబాటు ధర అందకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, వీరులపాడు, గంపలగూడెం, జి కొండూరు, మైలవరం, ఇబ్రహీంపట్నం, తిరువూరు తదితర మండలాల్లో ఈ ఏడాది పది ఎకరాలకుపైగా విస్తీర్ణంలో రైతులు పెసర పంట సాగు చేశారు. కేవలం 80 రోజుల వ్యవధిలో దిగుబడి వచ్చే పెసర పంట సాగుకు ఎకరానికి రూ.25.వేలకుపైగా ఖర్చవుతోంది. పంట పూత పిందె దశలో ఉండగా జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు పెసర పంటకు ఆకుపచ్చ తెగులు సోకింది. దీని నుండి పంటను రైతులు కాపాడుకునేందుకు నానా అవస్తలు పడ్డారు. ఎకరాకు 4 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు ఆశపడ్డాడు. తీరా పంట కోత దశ సమయంలో కురిసిన వర్షాలకు పంట దిగుబడి తగ్గటమే కాక, పొలంలోనే పెసలు తడిసిపోయాయి. ఎకరాకు 3 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు.. దీంతో రైతుల ఆశలు అడియాశలయ్యాయి.

ప్రైవేటు వ్యాపారుల చేతివాటం

పెసర పంట కొనుగోలులో ప్రైవేటు వ్యాపారులు, దళారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం కింటా పెసరకు మద్దతు ధర రూ. రూ.8768 నిర్ణయించింది. అయితే గింజలు బాగాలేవంటూ మార్కెట్‌లో వ్యాపారులు, దళారులు రూ.5 వేల నుండి రూ.6 వేలలోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. అకస్మాత్తుగా వర్షాలు వస్తుండడంతో ఆరబెట్టిన గింజలు తెల్లగా మారుతున్నాయి. చేసిన కష్టాన్ని దాచుకునే వీల్లేక, ప్రయివేటు వ్యాపారులకు విక్రయించలేక రైతులు దిగులు చెందుతున్నారు. కొందరు రైతులు బస్తాల్లో పోసి ఇళ్లలో భద్రపర్చుకోగా.. మరికొందరు స్థానిక మార్కెట్ యార్డులో నిల్వ చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేల క్వింటాళ్ల పెసర దిగుబడి రాగా కొందరు రైతులు పొలంలోనే పంటను అమ్ముకున్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో సుమారు 3 వేల క్వింటాళ్ల పెసలు రైతుల వద్ద నిల్వ ఉన్నాయి.

జాడలేని మార్క్‌ఫెడ్...

రైతులు పండించిన పంట ఉత్పత్తులకు బయట మార్కెట్లో ధరలు మందగించినప్పుడు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ను రంగంలోకి దింపి మద్దతు ధరకు మార్కెట్ యార్డు ద్వారా కొనుగోలు చేయాలి. అయితే పంట చేతికి వచ్చి నెల రోజుల గడిచినా మార్క్‌ఫెడ్ కొనుగోలు చేయకపోవటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల వద్ద ఉన్న పెసర పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయించాలని రైతులు కోరుతున్నారు.

పెసలు కొనండి

- కంచికర్లతో రైతుల ధర్నా

ప్రజాశక్తి-కంచికచర్ల : పెసలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మార్కెట్ యార్డు ఎదుట రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో సుమారు 5 వేల ఎకరాల్లో పెసర పంట సాగు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పెసలు క్వింటాళ్లకు రూ.8768 మద్దతు ధరను నిర్ణయించింది. పంట చేతికి వచ్చే నాటికి బహిరంగ మార్కెట్లో దళారులు ధరలో కోత విధించారన్నారు. క్వింటాళ్ల పెసలు రూ.5500 నుండి రూ.6 వేలకు మించి కొనుగోలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి, పెసర పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబు చర్చలు జరిపారు. మార్కెట్ కమిటీ అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పెసర రైతులు ఇబ్బందులు వివరించారు. అక్టోబర్ మొదటి వారంలో పెసలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

వికాస్ ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-విస్సన్నపేట : వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా విస్సన్న పేట మండ లంలోని వికాస్ ఫార్మసీ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు.

ఆరోగ్యం పట్ల జాగ్రతలు తీసుకోవాలి

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేష్మా బేగం కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య పనులు నిర్వహించేటప్పుడు ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజులు, కాళ్లకు బూట్లు ధరించి పనులు నిర్వహించాలని తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం : వెయిట్ లిఫ్టింగ్‌లో స్థానిక ఎల్బీఆర్‌సీఈ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2న ఎన్టీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల కంబైన్డ్ ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు గుడివాడలో జరిగాయని తెలిపారు. ఈ పోటీలలో తమ కళాశాల విద్యార్థులు బి దివాకర్ సిల్వర్, వి పూర్ణ కాంస్య పతకాలను సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

పిఎసిఎస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చందర్లపాడు: పిఎసిఎస్ చేవలను సద్వినియోగం చేసుకోవాలని చందర్లపాడు మాజీ జడ్పీటీసీ, కోనాయపాలెం పీఏసీఎస్ బ్యాంక్ చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ సూచించారు. చందర్లపాడు మండలం

కోనాయపాలెం గ్రామంలోని సహకార సంఘం ఆవరణలో పీఏసీఎస్ బ్యాంక్ చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో మహాజన సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, వ్యాపార సంబంధిత లోన్లను తీసుకుని సకాలంలో చెల్లిస్తే బ్యాంకు మనుగడకు ఢోకా ఉండదన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక మొత్తంలో లాభాలు వచ్చేలా వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. డ్వాక్రా సంఘ సభ్యులు తీసుకున్న లోన్లను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ బ్యాంక్ డైరెక్టర్లు నాగిరెడ్డి, వెంకటరత్నం, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థుల క్షేతస్థాయి పర్యటన

ప్రజాశక్తి-మైలవరం : క్షేత్ర పర్యటనలతో విద్యార్థుల్లో చారిత్రక వారసత్వ సంపద లాంటి అంశాలతో కూడిన విజ్ఞానం పెరుగుతుందని స్థానిక లక్కిరెడ్డి హనుమరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగారావు అన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా కొండపల్లిలోని కొండపల్లి కోటను సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులతో క్షేత్ర పర్యటనలను నిర్వహించటం వలన మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, మన పూర్వీకుల గురించి తెలుసుకోవచ్చన్నారు.

రుణాలు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు : కౌలు గుర్తింపు కార్డులున్న ప్రతి కౌలు రైతుకు పంట రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు తిరువూరు మండలం, వావిలాల సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఎర్రమాడు, వావిలాల పెద్దవరం, రాజుగూడెం వామకుంట్ల, మునుకుళ్ళ గ్రామాలకు చెందిన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఉన్నాయని, సాగుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రైతులకు రుణాలు మంజూరు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. పెట్టుబడి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం రుణాలివ్వకపోవడంతో అధిక వడ్డీలకు రుణగ్రస్తులపై ఆధార పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాల ఆట స్థలంలో రోడ్డు వేయొద్దు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి -ఏ కొండూరు

కంభంపాడు జిల్లా పరిషత్ పాఠశాల ఆట స్థలంలో ప్రారంభించిన సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఎస్‌ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంభంపాడు గ్రామంలోని జడ్పీ ఆట స్థలంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఆయన గురువారం పరిశీలించారు అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. అధికార పార్టీ నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారికి అండగా పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ నుండి అనుమతులు తెప్పించడమే కాకుండా రోడ్డు నిర్మాణం కోసం ఉపాధి హామీ నిధులు నుండి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయించారని ఆరోపించారు. పాఠశాలకు సంబంధించి మొత్తం 4.76 సెంట్ల ఆట స్థలం ఉందని, ఆట స్థలం మధ్య గుండా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఆ స్థలం విద్యార్థులకు పనికిరాకుండా పోతుందని తెలిపారు. ఆ

ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు అధికార పార్టీ నేతలు, రియల్ వ్యాపారి చెబుతున్న దానిలో వాస్తవంలేదన్నారు. పాఠశాల ఆట స్థలంలో రోడ్డు నిర్మాణం నిలుపుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి ఆనందరావు, నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, ఆర్.రామకృష్ణ, బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

షేక్ రాజా ఆస్పత్రిని వంద పడకలుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కొత్తపేటలోని షేక్ రాజా హాస్పిటల్ నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా డిస్టిక్ కోఆర్డినేట్ హాస్పిటల్ సర్వీసెస్ అధికారి డాక్టర్ మాధవి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్తిబాబు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా బోయి సత్తిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ వైద్య రంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలను పిపిపి పద్ధతిలో ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేసేందుకు

సన్నద్ధమవుతోందని మండిపడ్డారు. షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ ను వంద పడకల హాస్పిటల్‌గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు సిబ్బందిని నియమించాలని కోరారు.

గర్భిణిలకు పౌష్టికాహారం తప్పనిసరి

ప్రజాశక్తి - తిరువూరు

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో కృష్ణకుమారి తెలిపారు. ఐసీడీఎస్ తిరువూరు ప్రాజెక్టు పరిధిలోని పొలిమేర డొంక అంగన్వాడీ కేంద్రంలో గురువారం టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలు, పాలిచ్చు తల్లులకు వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ అసోసియేట్ సీహెచ్.రమేష్, అంగన్వాడి కార్యకర్తలు బి.సుశీల, ఎస్‌కె.మైబూబి, కె.వెంకటేశ్వరమ్మ, ఎస్‌కె.జీనత్ పాల్గొన్నారు.

ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో టయోటా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) తన ప్రశంసలు పొందిన ఫ్యామిలీ మూవర్ టయోటా రూమియన్‌కు కీలకమైన అప్‌గ్రేడ్‌ను ప్రకటించింది అని సంస్థ ఇంచార్జి జె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మెరుగుపరచబడిన భద్రత, వివిధ వేరియంట్లలో ఆరు ఎయిర్ బ్యాగులు అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ప్రయాణికుల భద్రతను మరింతగా బలోపేతం చేసే దిశగా టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతి రూమియన్ వేరియంట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను (ఫ్రంట్, సైడ్ అండ్ కర్టెన్ షీల్డ్) ప్రామాణికంగా అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ ఆధునిక రక్షణ వ్యవస్థ వివిధ డ్రైవింగ్ పరిస్థితుల్లో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు గరిష్ట భద్రతను నిర్ధారిస్తుందని తెలిపారు. అదనపు హామీ టాప్ గ్రేడ్‌లో టయోటా, రూమియన్ టాప్ వీ గ్రేడ్‌లో ఆధునిక టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఎంపి, ఎంఎల్ఎ కార్యాలయాల ముట్టడి

ప్రజాశక్తి - గుడివాడ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కరించకపోతే ఎంపీ, ఎమ్మెల్యేల కార్యాలయాలు ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు (సిఐటియు అనుబంధం) రేపాని కొండ హెచ్చరించారు. గురువారం గుడివాడ ఆంజనేయ పేటలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేపనికొండ మాట్లాడుతూ ప్రస్తుతం ఐదు రోజుల్లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మంత్రులు కానీ ఎమ్మెల్యేలు కానీ ప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్మికుల గురించి మాట్లాడకపోగా కార్మికులకు అదనపు పనిగంటలు పెంచడానికి కషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామన్నారు. అక్టోబర్ 15వ తేదీ లోపు కార్మిక సంఘాల సమస్యలు పరిష్కరించకపోతే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిటీలు చర్చించుకుని రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మండలి సత్యనారాయణ, గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘం తాపీ వర్కర్స్ యూనియన్ మండల ప్రెసిడెంట్ ఓలేటి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో దశ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ పేజ్ డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. గురువారం కళాశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల మొదటి పేజ్‌లో డిగ్రీ అడ్మిషన్ పొందలేని విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తమ కళాశాలలో అధునాతన సౌకర్యాలతో గ్రంథాలయం, విశాల క్రీడా ప్రాంగణం, కంప్యూటర్ ల్యాబ్స్ తమ కళాశాల కలిగి ఉందని తెలిపారు. విద్యార్థులకు మంచి అవకాశంగా ఉన్న బీఎస్సీ కంప్యూటర్స్, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం, ఆక్వాకల్చర్ బీకాం, జనరల్ బి.కాం, కంప్యూటర్స్ బిఏ చరిత్ర, బిఏ అర్థశాస్త్రములలో సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ల కోసం విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా ఆన్లైన్ చేస్తామని తెలిపారు.

పోషణ్ మహోత్సవం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గర్భవతులు, బాలింతలు, పిల్లలలకు సమతుల ఆహారం అవసరమని ఐ సి డి ఎస్ సూపర్వైసర్ కె. నాగమల్లేశ్వరి తెలిపారు. మండలంలోని పెనమకూరు గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్లు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక పోషక విలువలు ఉంటాయని తెలిపారు. పిల్లల తల్లులు పోషకాలతో కూడిన వంటలను తయారు చేశారు. ఎంపీటీసీ మధుబాబు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం పాల్గొన్నారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానవంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణలో కొండలమ్మ అమ్మవారి యాత్రికులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సహస్రనామార్చన, శీఘ్ర వివాహమునకు, కుజదోష పరిహారమునకు, శ్రీ కాత్యాయనీ మూల మంత్ర హవనాలు జరిగాయి. అమ్మవారి ఉత్సవాలకు విచ్చేసిన యాత్రికులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావులు తగు ఏర్పాట్లు చేశారు. అనంతరం కుంకుమ పూజ, హెూమంలో పాల్గొన్నారు.

కొండలమ్మ దేవస్థానంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

భీమేశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు 4వ రోజు గురువారం అమ్మవారి దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో ఉన్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానములో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవాలల్లో భాగంగా గురువారం అమ్మవారు శ్రీగాయత్రిదేవి అవతారంలో దర్శినమిచ్చారు. ఉత్సవ కమిటి చైర్మన్ పట్టపు చిన్న, కమిటి సభ్యులు, కార్యనిర్వహాణాధికారి గోపాలరావుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

అలరించిన నాట్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా చల్లపల్లి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆలరించాయి. చల్లపల్లి శ్రీ మెహర్ నత్య నికేతన్ నాట్యాచార్యులు దాలిపర్తి మెహర్ దుర్గా నర్సింహారావు బృందం 22 మంది విద్యార్థినిలు నాట్య ప్రదర్శన చేశారు. అన్నమాచార్య కీర్తనలు, కూచిపూడి సాంప్రదాయ నాట్యం, మహేశ్వరి మహాకాళి అమ్మవారి పాటకు,మహా కనకదుర్గ, మహా గణపతిని స్తుతిస్తూ మొత్తంగా 12 పాటలకు అద్భుతంగా నర్తించి ప్రేక్షకుల కరతాల ధ్వనులను అందుకున్నారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పది : కలెక్టర్

ప్రజాశక్తి-పామర్రు : ఉపాధ్యాయ వృత్తి సమాజంలో కీలకపాత్ర పోషించే గొప్ప వృత్తి అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉపాధ్యాయులుగా ఎంపికైన 1250 మంది అభ్యర్థులు,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ బుధవారం రాత్రి పామర్రులోని ప్రగతి విద్యాసంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల వల్లనే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు సమాజానికి భారం కాకుండా వారికి సజావుగా బోధించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు భారత పూర్వ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రను సోదాహరణంగా కలెక్టర్ వివరించారు. వారు విద్యార్థులకు బోధిస్తూనే తుది శ్వాస విడిచారని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతతో నిర్వహించాలన్నారు. నిరంతర విద్యార్థిగా ఉంటూ తన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేకూర్చాలన్నారు. ఈ సమావేశంలో పివిజే రామారావు, కార్యక్రమ ప్రత్యేక అధికారి చిన్న నరసింహులు, విద్యాసంస్థల అధినేత బి.పూర్ణ చంద్ర రావు, ఎంఈఓలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

అమరావతికి తరలి వెల్లిన డీఎస్సీ విజేతలు.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇటీవల జరిగిన డీఎస్సీలో విజేతలైన 1235 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు 62 ఆర్టీసీ బస్సుల్లో పామర్రు లోని ప్రగతి విద్యా సంస్థల ప్రాంగణం నుండి అమరావతికి గురువారం తరలి వెళ్లారు.విద్యాశాఖ అధికారులు పూజలు చేసి వారిని సాగనంపారు.

నాగేశ్వరావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని నాగాయ తిప్ప గ్రామంలో వేములపల్లి నాగేశ్వరరావు 38వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి తాత వెంకటేశ్వరరావు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పంచగల పంచకర్ల రంగారావు సిపిఎం సీనియర్ నాయకులు వాక రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోచగానిలంక గ్రామంలో ఉన్నటువంటి మరీదు శ్యామిరు 20వ వర్ధంతి సందర్భంగా అమర సూపర్ వద్ద నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలు వృధా కావని కొనియాడారు. మండల సిపిఎం కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, సిఐటియు నాయకులు కరీముల్లా, రైతు సంఘం నాయకులు బెజవాడ నాగేశ్వరరావు, నాయకులు సురేషు, మద్దాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా స్థానిక ఫార్మసీ కళాశాల సీనియర్ అధ్యాపకులను గురువారం ఘనంగా సన్మానించారు. ఫార్మసీ కళాశాల అధ్యాపకుల సేవలు అభినందనీయమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావుకు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బి సత్య శ్రీ , టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, కె ప్రమీల లను సన్మానించారు. లైన్స్ క్లబ్ సభ్యులు వైపిసి ప్రసాద్, పెరుమల్లు, నిమ్మగడ్డ శశికళ, పరందామయ్యా పాల్గొన్నారు.

కెయులో స్కాఫ్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

అలాగే స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవాన్ని ఐపిఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గుడివాడ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎం జయలక్ష్మి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు, ఐపీఎ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ,అధ్యాపకులు గుడ్లవల్లేరులో ర్యాలీ నిర్వహించారు

ఫార్మసిస్టులు కరోనా నుండి ప్రపంచాన్ని కాపాడారు కెయూ ఉపకులపతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : నేటి ప్రపంచంలో వెలుగు చూస్తున్న భయంకరమైన వైరస్ ల బారి నుండి ప్రజల ప్రాణాలు ఫార్మాసిస్టులు కాపాడుతున్నారని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ కొనియాడారు. కష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రపంచ ఫార్మసీ దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో శరవేగంగా వృద్ధి చెందుతున్న రంగం ఫార్మా రంగం అని, మూడు లక్షల రూపాయల నుండి మూడు కోట్ల రూపాయలు వరకు జీతంగా పొందటానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు డా ఎస్ ఎల్ ఎన్ ప్రసాదరెడ్డి ఫార్మా రంగంలో దేశీయంగా చోటుచేసు కుంటున్న మార్పులపై సోదాహరణంగా వివరించారు. తొలుత ఫార్మసీ పితామహుడు గా పేరొందిన స్కాఫ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఫార్మసీ కళాశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి జాబ్ కార్డులకు ఆధార్‌తో లింకు : ఎంపిడిఓ

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలో 17 వేల 963 ఉపాధి జాబ్ కార్డులకు 9 వేల 463 కార్డుదారులు ఆధార్‌కు లింకు అయ్యాయని పమిడిముక్కల ఎంపిడిఓ వేర్ల సీత రామరాజు అన్నారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పనులకు గాను జాబ్ కార్డులకు ఆధార్ కార్డులు ఈ కేవైసీ చేస్తున్నామన్నారు. ఒక వ్యక్తికి బదులు మరొక వ్యక్తి పని చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఉపాధిలో అవినీతికి తావు లేకుండా చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. పని కావాలన్న వారికి అప్పటికప్పుడు కూడా పని కల్పిస్తు న్నట్లు వివరించారు. ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి- నాగాయలంక : మండల పరిధిలో తలగడదివి కొత్తపాలెంకు చెందిన బంద్రేడ్డి బసవరావు యాక్సిడెంట్‌లో కాలు కోల్పోగా పోస్టాఫీసు గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ కింద నాలుగు లక్షల రూపాయలు అందించినట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. గత సంవత్సరం బసవరావు పోస్టాఫీసులు గ్రూప్ యాక్సిడెంట్ కింద 399 రూపాయలు చెల్లించి పాలసీ తీసుకున్నారు. గత సంవత్సరం నాగాయలంక శివారులో బసరావుకు బైక్ యాక్సిడెంట్‌కు గురికాగా కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చేరింపచారు. చికిత్స కు సంబంధించిన ఖర్చు మొత్తం పాలసీలో చేశారు. అలాగే ఆయనకు కాలు కొంతమేర తీసివేసినందునా పాలసీ కింద గురువారం మచిలీపట్నం పోస్టల్ సూపరిండెంట్ బి శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరెండెంట్ టి నాగరాజు, ఐ పి పి బి విజయవాడ బ్రాంచ్ మేనేజర్ శ్రీ అనుదీప్‌లు సర్పంచ్, పెద్దల సమక్షంలో నాలుగు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

అసెంబ్లీలో పాతఎడ్లలంక సమస్య ప్రస్తావన

- ఎంఎల్ఏ బుద్ధప్రసాదుకు బొబ్బా గోవర్ధన్ అభినందనలు

మాట్లాడుతున్న గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణానది వరదల కారణంగా కోతకు గురవుతున్న పాత ఎడ్ల లంక గ్రామ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్కు టిడిపి నియోజకవర్గ నాయకులు బొబ్బా గోవర్ధన్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద గోవర్ధన్ విలేకరులతో మాట్లాడుతూ ఎడ్ల లంక గ్రామం వరదల కారణంగా కోతకు గురి కావడంతో పాటు పలు ఇళు నదీ గర్భంలో కలిసిపోవడంతో టిడిపి పార్టీ పక్షాన సమస్య పరిష్కారం కోసం హెూం డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ మంత్రిని కలిసి విపత్తు నిర్వహణ కింద సమస్య పరిష్కరించాలని కోరామని తెలిపారు. గత ఏడాది గ్రామ ప్రజల రాకపోకల కోసం వీలుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మట్టి కట్ట నిర్మించామని, ఈ సంవత్సరం వరదలకు ఆ కట్ట కూడా తెగిపోయిన విషయాన్ని కూడా తాము హెూంమంత్రికి వివరించామని వెంటనే స్పందించిన హెూం మంత్రి జిల్లా అధికారులను వివరణ కోరడంతో పాటు చర్యకు ఆదేశించారని గోవర్ధన్ తెలిపారు.ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండలి బుద్ధప్రసాద్ అసెంబ్లీలో ప్రస్తావించడం శుభ పరిణామం అని అన్నారు.

కంకిపాడులో 'ఒజి' సంబరాలు

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : అగ్రనటుడు కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన ఒజి చిత్రం విడుదల సందర్భంగా పెనమలూరు నియోజకవర్గం జనసేన నాయకులు, ఏర్పోర్ట్ అథారిటీ మెంబర్ ముప్పారాజా ఆధ్వర్యంలో కంకిపాడులోని శ్రీ విజయలక్ష్మి థియేటర్ వద్ద కేక్ కటింగ్ చేసి అనంతరం బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ సుంకర శివ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు బోయిన నాగరాజు, పచ్చిపాల శేఖర్, చల్లా జగదీష్, పిచ్చుక రవి, సుంకర సురేష్, ఫైర్ గన్ శీను, గుడివాడ మల్లిబాబు, మేడం రావు సతీష్ పాల్గొన్నారు.

ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు టాప్ ర్యాంక్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు నేత్ర వైద్య పరిశోధనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తున్నందుకు స్టాన్‌ఫోర్డ్ జాబితాలో టాప్ ర్యాంకింగ్ సాధించిందని ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్.రావ్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని హాస్పటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నేత్ర వైద్య విధానంలో ఎల్‌వి ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ గత కొన్ని సంవత్సరాలుగా చికిత్సను అందించడంలో అగ్రభాగాన ఉందని తెలిపారు. కంటికి సంబంధించిన వివిధ సమస్యలను పరిశోధన చేసి వాటికి సంబంధించిన విధానాలను కనుగోని వైద్యులు చికిత్స అందిస్తారని తెలిపారు. అందుకే ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు అత్యుత్తమ సంస్థగా స్థానం సాధించిందని అన్నారు.

భవానీ ఘాట్లో పారిశుధ్య నిర్వహణ

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సూచనల మేరకు గురువారం ఉదయం భవానీ ఘాట్లో స్వచ్ఛోత్సవ-స్వచ్ఛత హి సేవలో భాగంగా "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" కార్యక్రమాన్నీ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. విజయవాడలో నగర పౌరులు, అధికారులు, సిబ్బంది అందరూ కలిసి దాదాపు 200 మంది భవానీ ఘాట్లో పారిశుధ్య నిర్వహణ నిర్వహించి వ్యర్థాలను సేకరించి స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (సిఎంఒహెచ్) డాక్టర్ కె అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాసన్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కేబీఎన్ కాలేజ్ ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

చీపరుపట్టి ఊడుస్తున్న అధికారులు

ఉపాధ్యాయ రంగంలో రాణించాలి

డిఎస్‌సి అభ్యర్థులకు సత్యబాబు అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : డీఎస్సీ-2025 పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం డీఎస్సీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియమాక ఉత్తర్వుల కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉపాధ్యాయులకు కెబియన్ కళాశాలలో కలిసి అభినదలను తెలిపారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ రంగంలో రాణించడం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ విద్య అందే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని నాణ్యమైన విద్యను అందించే దిశగా విద్యాబోధన చేయాల్సిందిగా కోరారు. యూనివర్సిటీ, కాలేజీలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది డీఎస్సీ అమలు చేసే విధానంగా అసెంబ్లీలో చట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెబిన్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హేమ్చంద్, ఐక్య ఉపాధ్యాయ నాయకులు రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పర్యటన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ చైతన్య గురువారం పరిశీలించారు. ఎగువు కురుస్తున్న వర్షాలకు వరద క్రమంగా 5.5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉండడంతో పవిత్ర సంగమం, ఫెర్రీ, జూపూడి చిన్నలంక తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ పునరావాస కేంద్రం ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది సమీపంలోని ప్రజలు, లంక ప్రాంత ప్రజలకు గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. మత్స్యకారులను చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. సబ్ కలెక్టర్‌తోపాటు తహశీల్దార్ వై వెంకటేశ్వర్లు పరిశీలించారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో మహాలక్ష్మి దేవి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

చిట్టినగర్లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నాలుగోవ రోజు గురువారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి జగుపిళ్ల శ్రీనివాసరావు, కొత్తమాసు లక్ష్మణరావు పట్టు చీరను సమర్పించారు. విశాఖ కో-అపరేటివ్ బ్యాంక్ వన్‌టౌన్ బ్రాంచ్ మేనేజర్ అడపా సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణను దేవస్థానం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మరుపిళ్ల హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (అడ్వకేట్), కార్యనిర్వాహణ కార్యదర్శి కొరగంజి భాస్కరరావు, కార్యవర్గసభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పణుకు రమ, తమ్మిన సూర్యకుమారి, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్ కుమార్ తదితరులు సత్కరించారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.